క్లుప్తంగా

సన్మానం



నాగరాజును సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

ములుగు : బీజేపీ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన రాయంచు నాగరాజును ఆ పార్టీ నాయకులు శుక్రవారం శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గాధం కుమార్‌యాదవ్, లింగంపల్లి రవీందర్‌రావు, గుండెబోయిన శ్రీహరి, లకావత్ రాజ్‌కుమార్, బండి బాబు, గోవింద్, మహేందర్, సురేష్, సాగర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

ఎస్‌ఎస్‌తాడ్వాయి : మండలంలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని ఆ పార్టీ మండల నూతన అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మణ్ అన్నారు. మండలంలోని మేడారం గ్రామానికి చెందిన లక్ష్మణ్‌ను బీజేపీ మండల అధ్యక్షుడిగా శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తల సూచనలు, సలహాల మేరకు పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతానన్నారు. మండల అధ్యక్షుడి ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, ఉపాధ్యక్షుడు జీనుకుల కృష్ణాకర్‌రావు, మండల మాజీ అధ్యక్షుడు మల్లెల రాంబాబు, నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పాము కాటుతో వృద్ధురాలి మృతి



కన్నమ్మ(ఫైల్)

వాజేడు: వంట చెరుకు తెచ్చుకోవడానికి వెళ్లిన వృద్ధురాలిని పాము కాటు వేయడంతో మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని దూలాపురం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. దూలాపురం గ్రామానికి చెందిన రేగ కన్నమ్మ (70) వంట చెరుకు కోసం గ్రామ సమీపంలోని కొంగాల వాగు వైపునకు వెళ్లింది. పుల్లలు ఏరుతుండగా పాము కాటు వేసింది. కాగా పాము కాటు వేసిన విషయం గుర్తించకుండా తనకు కర్రపుల్ల గుచ్చుకుందని భావించిన కన్నమ్మ ఆ విషయం పట్టించుకోలేదు. ఇంటికి వచ్చిన తర్వాత కొద్దిసేపటికి కనమ్మ మృతిచెందింది. కన్నమ్మ కాలు భాగంపై ఉన్న గుర్తులను చూసి పాము కాటు వేయడంతోనే చనిపోయిందని బంధువులు చెబుతున్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి



ఏటూరునాగారం : మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలని సఖి కేంద్ర సిబ్బంది సోషల్ కౌన్సిలర్ కల్పన, లీగల్ కౌన్సిలర్ ప్రణయ్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో బ్యూటీషియన్ కోర్సు పొందుతున్న మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. సఖి కేంద్రం ద్వారా ఆపద, ఇబ్బందిలో ఉన్న మహిళలకు అందుతున్న సేవలను వివరించారు. పారామెడికల్ స్టాఫ్ రాధ, మహిళా సాధికార బృందం సభ్యురాలు శిరీష, ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

భూపాలపల్లి రూరల్: హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించే లక్ష డప్పులు..వెయ్యి గొంతుకలు మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మంద కుమార్ పిలుపునిచ్చారు. వేల గొంతులు లక్షల డప్పుల చప్పుళ్ల మహాసభను విజయవంతం చేయడానికి సన్నాహక కళాకారుల రథయాత్ర ముగింపు సభ శుక్రవారం రాత్రి భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించారు.

వెంకటాపురం(కె): హైస్కూల్‌లో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు



ములుగు: రంగులతో ముగ్గు వేస్తున్న విద్యార్థినులు



మంగపేట: నర్సింహసాగర్‌లో పోటీలు ప్రారంభిస్తున్న ఎంఈఓ



ఏటూరునాగారం: పలు రకాల మెహందీలతో..



సంక్రాంతి ముగ్గుల పోటీలు



ఏటూరునాగారం: ముగ్గు వేస్తున్న విద్యార్థినులు



మంగపేట: జెడ్పీ ఉన్నత పాఠశాలలో భోగిమంట వద్ద ఉపాధ్యాయులు, విద్యార్థులు



మంగపేట: హరిదాసు వేషధారణలో ఉన్న విద్యార్థితో ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రావు



ఏటూరునాగారం: డిగ్రీ కళాశాలలో ముగ్గులను ఎంపిక చేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ రేణుక

ఏటూరునాగారం : సంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ముగ్గులు, మెహిందీ పోటీలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రేణుక తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులకు 'మెహందీ బ్రైడల్ ఆర్ట్ కాంపిటీషన్' నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశామని తెలిపారు. వివిధ మతాలకు చెందిన విద్యార్థులు ఈ ముగ్గులు, మెహందీ పోటీల్లో పాల్గొన్నారు. భారతదేశం మత సామరస్యానికి, భిన్నత్వంలో ఏకత్వాన్ని సూచిక అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సెల్ కన్వీనర్ కనీస్ ఫాతిమా, అధ్యాపకులు నవీన్, వెంకటయ్య, జ్యోతి, సంపత్, జీవ వేణి, రమేశ్, మున్ని, విజయలక్ష్మి పాల్గొన్నారు.

జెడ్పీహెచ్‌ఎస్‌లో..

మండల కేంద్రంలోని జెడ్పీఎస్‌ఎస్‌లో 9, 10 తరగతి విద్యార్థినులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు తెలిపారు. రంగురంగుల ముగ్గులు వేసేందుకు విద్యార్థినులు పోటీపడ్డారు.

వెంకటాపురం(కె) : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ పాఠశాల, రంగరాజపురం పాఠశాలల్లో విద్యార్థినులకు ముగ్గుల పోటీ నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొల్లె శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ములుగు : జిల్లా కేంద్రంలోని సాధన హైస్కూల్‌లో సంక్రాంతి సందర్భంగా కరస్పాండెంట్ దుగ్గిరెడ్డి సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.

మంగపేట : మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సంక్రాంతి పండుగ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి ముగ్గుల పోటీలను ఎంఈఓ పాదెం మేనక ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడారు. శనివారం నుంచి పాఠశాలలకు సంక్రాంతి సెలవుల సందర్భంగా మంగపేట, నర్సింహసాగర్ జెడ్పీ ఉన్నత పాఠశాల, శ్రీ వైష్ణవి ప్రైవేటు పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కొమరగిరి సామ్రాజ్యం, హెచ్‌ఎం వెంకటస్వామి, ఉపాధ్యాయులు సుధాకర్, రావుల రాజేశ్వర్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగ్గులు, క్రికెట్ పోటీలు

వాజేడు : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ముగ్గులు, క్రికెట్ పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు ఈ పోటీలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు ఆనంద రావు తెలిపారు. స్వరూప్ సింగ్, రాజ్యలక్ష్మి, మల్లయ్య, ఆనంద్, రాజేష్ షిండే, ప్రభాకర్, శ్రీరంగం, కుమార్ బాబు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



మంగపేట: భోగిమంట కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు



వాజేడు: ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థినులు



ఏటూరునాగారం: ముగ్గు వేస్తున్న విద్యార్థినులు



వాజేడు: బహుమతులు అందజేస్తున్న బాధ్యులు

గుడిసెలు తొలగించేందుకు యత్నం



గుడిసె తొలగించకుండా అడ్డుగా ఉన్న ప్రజలు



గుడిసెవాసులతో మాట్లాడుతున్న అధికారులు

అధికారులను అడ్డుకున్న గుడిసెవాసులు

వాజేడు: వాజేడు, పూసూరు గ్రామాల మధ్యన ఉన్న ప్రభుత్వ భూమిలో కొత్తగా వేస్తున్న గుడిసెలను తొలగించాలని తహసీల్దార్ శ్రీనివాస్, వాజేడు ఎస్సై రాజ్‌కుమార్, ఆర్ఐ కుమార స్వామి, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది గుడిసె వాసులను శుక్రవారం ఆదేశించారు. గతంలో వేసిన గుడిసెలు కాకుండా కొత్తగా రేకుల షెడ్డు వేయడానికి సిమెంట్ స్తంభాలను వేశారు. శాశ్వత గుడిసెలను వేయొద్దని వెంటనే తొలగించాలని పాకను తొలగించడానికి ప్రయత్నించారు. దీంతో తమ గుడిసెలను తొలగించేది లేదని గుడిసె వాసులు అధికారులను అడ్డుకున్నారు. ఇరు వర్గాలు మధ్య కొంత సమయం వాదోపవాదాలు జరిగిన తరువాత కొత్తగా వేస్తున్న పాకను శనివారం 10 గంటల లోగా తొలగించాలని లేని పక్షంలో తామే తొలగిస్తామని అధికారులు హెచ్చరించారు. తమకు కొంత సమయం కావాలని గుడిసె వాసులం మాట్లాడుకున్న తరువాత ఒక నిర్ణయానికి వస్తామని ప్రజలు తెలిపారు. దీంతో అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

మహనీయుల ఆశయాలను కొనసాగించాలి



మోడల్ స్కూల్‌లో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు

ములుగు రూరల్ : మహనీయుల ఆశయాలను కొనసాగించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మేడుదుల మమన్‌యాదవ్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని బండారుపల్లి ఆదర్శ పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ భావాలను కలిగి ఉండి సమాజం కోసం పనిచేయాలని అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దేవకి, సాయిరాం, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు

మండలంలోని బరిగలానిపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేశారు. గాలిపటాలను ఎగరవేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తిరుణహరి మనోహర్, ఉపాధ్యాయుడు ఎండీ ఇర్ఫాన్ పాషా, అంగన్‌వాడీ టీచర్ ప్రమీల పాల్గొన్నారు.

'పదవీ విరమణ వయసు పెంచడం సరికాదు'



ములుగు రూరల్: ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచడం సరికాదని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రీన అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ ఏఓ రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని అన్నారు. నిరుద్యోగ భృతి రూ. 4 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చి ఏడాది గడుస్తున్న అమలు చేయడం లేదని చెప్పారు. జాబ్ క్యాలెండర్‌కు అనుగుణంగా ఉద్యోగ నియమకాలు చేపట్టాలని అన్నారు. విరమణ వయస్సు పెంచడం నిరుద్యోగులను మోసం చేయడమని అన్నారు. నాయకులు రవీందర్, సద్దా హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి



నాయబ్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాబు తదితరులు

ములుగు రూరల్ : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బండి బాబు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి నాయబ్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రుణాలు పొందిన ప్రతి రైతుకు రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేయాలని అన్నారు. వానాకాలం, యాసంగి పంటలకు కలిపి రూ.15 వేలు రైతుభరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన సన్న ధాన్యానికి బోనస్ రూ.500లు చెల్లించాలని కోరారు. లేని పక్షంలో రైతుల పక్షాన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, కృష్ణాకర్, గాదం కుమార్, మహేందర్, శ్రీహరి, శంకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ఏకాదశి పూజలు



మంగపేట: బోరునర్సాపురం రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



వాజేడు: స్వామివారి విగ్రహానికి మొక్కులు చెల్లిస్తున్న భక్తులు



ఏటూరునాగారం: రామకోటి చూపుతున్న భక్తులు

మంగపేట : మండలంలోని పలు గ్రామాల్లో గల వైష్ణవ ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి పూజలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బోరునర్సాపురంలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస మహోత్సవాలు కొనసాగుతున్నాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు వీలుగా ఆలయంలో పూజారి జీడికంటి మధుసూదనాచార్యులు స్వామివార్ల ఉత్సవ మూర్తులను ఆలయంలో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దేవతా మూర్తులను దర్శించుకున్నారు. అదే విధంగా తిమ్మంపేట, మల్లూరు, కమలాపురం, రాజుపేట తదితర గ్రామాల్లో భక్తులు ఆలయాల్లో ఉత్తరద్వార దర్శనం చేసుకుని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి

వాజేడు : మండలంలోని పలు దేవాలయాల్లో వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని పేరూరు, చీకుపల్లి రామాలయాల్లో ఉత్తర ద్వారం ద్వారా వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. సీతాసమేత శ్రీరామ చంద్రమూర్తి, చీకుపల్లి రామాలయం అర్చకులు స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు.

వేంకటేశ్వర స్వామి ఆలయంలో..

వెంకటాపురం(కె) : మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం కల్పించారు. ఆలయ కమిటీ, దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో స్వామి వారిని మండల కేంద్రంలో ఊరేగింపు నిర్వహించారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు



ములుగు రూరల్: అవగాహన కల్పిస్తున్న డీటీఓ శ్రీనివాస్



ఎస్ఎస్‌తాడ్వాయి: వాహనదారులతో మాట్లాడుతున్న ఎస్సై

● డీటీఓ శ్రీనివాస్

ములుగురూరల్ : మద్యం తాగి వాహనాలు నడపొద్దని డీటీఓ శ్రీనివాస్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ములుగు జిల్లా లారీ అసోసియేషన్ కార్యాలయం వద్ద లారీ డ్రైవర్లు, ఓనర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కోడె రాంబాబు, అసోసియేషన్ కమిటీ ఓనర్స్, డ్రైవర్లు పాల్గొన్నారు.

స్వీయ నియంత్రణతో ప్రమాదాల నివారణ

ఎస్ఎస్‌తాడ్వాయి: వాహనాదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించడం, స్వీయ నియంత్రణ ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం మండలంలోని మేడారంలోని వాహనదారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలన్నారు. వాహనాదారులు రోడ్లపై వెళ్లేటప్పుడు అప్రమతంగా ఉండాని తప్పకుండా హెల్మెంట్ ధరించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

ట్రాఫిక్ రూల్స్‌పై విద్యార్థులకు అవగాహన

వెంకటాపురం(కె): జాతీయ భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు వెంకటాపురం సీఐ బండారి కుమార్ భద్రత, ట్రాఫిక్ రూల్స్ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొప్పుల తిరుపతి రావు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు బోల్లే శ్రీనివాస్, జయరామ్ తదితరులు ఉన్నారు.

చైనా మాంజా విక్రయిస్తే చర్యలు

ఎస్సై కమలాకర్



గోవిందరావుపేట: చైనా మంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పస్రా ఎస్సై కమలాకర్ హెచ్చరించారు. శుక్రవారం పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలోని పలుదుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నైలాన్, సింథటిక్ దారాలతో తయారుచేసే చైనా మాంజాలతో పర్యావరణానికి విపత్తుగా మారడంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. చైనా మాంజాను ఉపయోగించి పతంగులతోపాటు ఎగరవేసే క్రమంలో పక్షులు, ప్రజలు కూడా ప్రమాదాలకు గురవుతారన్నారు.